ప్రజాశక్తి
మంగళవారం 18 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మీడియాతో మాట్లాడుతున్న బాధిత రైతులు

మిర్చి రైతులకు రూ.40 లక్షల ఎగవేత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మిర్చి కొనుగోలు చేసిన వ్యాపారులు తమకు డబ్బు ఇవ్వకుండా మోసం చేశారని మేడికొండూరు మండలం పొట్లపాడుకు చెందిన రైతులు సోమవారం స్పందనలో జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. పొట్లపాడుకు చెందిన 21 మంది రైతులు నుండి గుంటూరులోని అయ్యప్ప చిల్లీస్ ట్రేడర్స్ వారు 465 బస్తాలను కొనుగోలు చేశారని, ఇందుకుగాను రైతులకు రూ.40 లక్షలు చెల్లించాల్సి ఉందని, సొమ్ము అడిగితే ముఖం చాటేస్తున్నారని రైతులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయ్యప్ప చిల్లీస్ ట్రేడర్స్ తరుపున బత్తుల నాగేశ్వరరావు అనే మధ్యవర్తి తమ వద్ద మిర్చి కొనుగోలు చేసి రశీదు కూడా ఇచ్చారని, కొన్ని రోజులుగా ఆయన కనిపించడం లేదని రైతు జువ్వాజి నాగభూషణం వాపోయారు. ఈనెల 8,9 తేదీల్లో మిర్చి విక్రయించగా 10వ తేదీన సొమ్ము ఇస్తామని చెప్పినా ఇంకా ఇవ్వలేదని అన్నారు. యజమాని కృష్ణ మాత్రం కాలయాపన చేస్తున్నారని తెలిపారు.

మాచర్లలో భారీ ఆంక్షలు!

- నియోజకవర్గం వదిలి వెళ్లాలని బ్రహ్మారెడ్డికి పోలీసుల ఆదేశం
- పుట్టిన రోజు వేడుకలకు టిడిపి ఏర్పాట్లు
- సెక్షన్ 30 అమలులో ఉందన్న పోలీసులు
- గ్రామాలనుంచి నాయకులు,కార్యకర్తలు రావొద్దని హెచ్చరికలు - పలువురు నాయకుల బైండోవర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/ మాచర్ల

డిప్యూటీ తహశీల్దార్ వద్ద బైండోవర్ అవుతున్న టిడిపి నాయకులు

పల్నాడు జిల్లా మాచర్లలో హై టెన్షన్ నెలకొంది. టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మాచర్ల పట్టణ శివారు ప్రాంతం గోపాలపురంలో ఆ పార్టీ నాయకులు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నియోజకవర్గం మొత్తం మీద దాదాపు 10 వేల మంది సమీకరించాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలోని 17 నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జిలు, జిల్లా ముఖ్య నాయకులను ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తల సమావేశం, భారీగా విందు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో పోలీసులు ఆంక్షలు విధించారు. టిడిపి నాయకులను బైండోవర్ చేశారు. గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులను మంగళవారం మాచర్ల రావొద్దని పోలీసులు ఫోన్లు చేసి

▸ 2లో

గుంటూరులో నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

ప్రమాదంలో న్యాయవాదుల ప్రాథమిక హక్కులు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

బెజవాడ అసోసియేషన్‌కు చెందిన పలువురు న్యాయవాదులకు విజయవాడ సిఐడి పోలీసులు నోటీసులు ఇవ్వటాన్ని గుంటూరు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. నోటీసులను వ్యతిరేకిస్తూ సోమవారం మధ్యాహ్నం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం ఎదుట న్యాయవాదులు నిరసన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించిన న్యాయవాదులు సిఐడి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయ వ్యవస్థను కాపాడాలనుకునే న్యాయవాదుల ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడతాయని గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, షేక్ నైనా, జి.విజయరాజకుమార్, పర్చూరి నంద, జి.శ్రీలక్ష్మి, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రమేష్, న్యాయ వాదులు కట్టా కాళిదాసు, షేక్ సుభాని, అశ్విన్ గురజాల అనురాధ, పి.రాజేశ్ పాల్గొన్నారు. తెనాలిలోనూ నిరసన తెలిపారు.

తెనాలిలో

సమీక్షలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ జి.శోభారాణి

ఆ మరణాలకు కారణాలపై పరిశీలించండి

- వైద్యారోగ్య సిబ్బందికి డిఎంహెచ్ఒ ఆదేశం
- సమీక్షకు హాజరవ్వని మాచర్ల వైద్యాధికారికి నోటీసు

ప్రజాశక్తి - నరసరావుపేట

మాతా శిశు మరణాలను తగ్గించేందుకు వైద్య సిబ్బంది మరింతగా కృషి చేయాలని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎస్‌హెచ్ఒ) జి.శోభారాణి ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం పల్నాడు రోడ్డులోని ఏరియా ఆస్పత్రిలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ గత నెలలో కారంపూడి పిహెచ్‌సి పరిధిలో ఒక తల్లి, రెంటచింతల, సత్తెనపల్లి, పెదమక్కెన పిహెచ్‌సి పరిధిలో ఒక్కొక్కరు చొప్పున శిశువులు మరణించారని చెప్పారు. మరణాలకు గల కారణాలపై కమిటీ సభ్యులంతా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యాధికారులు సమక్షంలో పరిశీలించాలని, భవిష్యత్‌లో మళ్లీ వాటిల్లకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కారంపూడి పిహెచ్‌సి పరిధిలో మాతృ మరణంపై సమీక్షకు హాజరవ్వని మాచర్ల ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ రోహిణి చలమారెడ్డికి నోటీసు జారీ చేశారు. సమావేశంలో డిసిహెచ్ ఎస్‌బివి రంగారావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ పి.సింధుజ, డాక్టర్ వసంతరాయ, డాక్టర్ నాగపద్మజ, డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ బి.సురేఖ, ఐసిడిఎస్ పీడీ అరుణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ఉచిత సీట్లపై విస్తృత ప్రచారం చేయండి

విద్యా, వైద్యారోగ్య శాఖలపై సమీక్షలో గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యా, వైద్యారోగ్య శాఖల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సరిగా అమలయ్యేలా మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బడి మానేసిన పిల్లలను తిరిగి చేర్పించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒక్క విద్యార్థి కూడా పాఠశాలలు మానివేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యా హక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలలో ఉచితంగా సీట్లు కేటాయింపును సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పిస్తున్నందున, ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు విధానం కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాల మేరకు సరిగా జరిగేలా మెడికల్ అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఇఒ పి.శైలజ, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణబాబు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

ప్రభుత్వ ఉద్యోగులకు రెండ్రోజులపాటు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో వైద్యసేవలు అందించిన ఆస్పత్రుల యాజమాన్యలను కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి అభినందించారు. గుంటూరు జి.జి.హెచ్, మణిపాల్ వైద్యశాల, లలిత సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కాటూరి మెడికల్ కళాశాల, ఆదిత్య వైద్యశాల, శ్రీ హాస్పిటల్, డాక్టర్ ఆగర్వాల్ కంటి వైద్యశాల, ప్రత్యూష డెంటల్, స్మైల్ డెంటల్, హాసినీ డెంటల్ వైద్యశాలల ప్రతినిధులను సన్మానించి జ్ఞాపికలు అందించారు.

భారాల బిజెపిని గద్దె దించాలి

సిపిఎం, సిపిఐ ప్రచార భేరీలో నాయకులు పిలుపు

4,5 లో

వారంతో నలుగురికి కరోనా



ప్రజాశక్తి తెనాలి

కరోనా మహమ్మారి మళ్లీ విస్తరిస్తోంది. గత వారం రోజుల్లో కొల్లిపర మండలంలో నలుగురు వైరస్ బారిన పడినట్లు నిర్ధారణవడం ఆందోళన రేకెత్తిస్తోంది. మున్నంగి పిహెచ్‌సి పరిధిలోని వల్లభాపురంలో ఒకరు, బొమ్మువానిపాలెంలో ఒకరు, కొల్లిపర పిహెచ్‌సి పరిధిలో ఇద్దరు చొప్పున వైరస్ బారిన పడినట్లు వైద్యాధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తమై మాస్కులు తప్పనిసరిగా ధరించాలని, ఆరోగ్యం విషయంలో ఎలాంటి అనుమానం ఉన్నా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆరోగ్య కేంద్రాల్లో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీసుధ తెలిపారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (మంగళవారం సాయంత్రం) : 6.28

సహరీ (బుధవారం ఉదయం) : 4.32

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పి ఆరీఫ్ హఫీజ్

శ్రీనివాసరావుతోటలో ఎస్పి పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీనివాసరావు తోట, 60 అడుగుల రోడ్డు ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో జిల్లా ఎస్పి ఆరీఫ్ హఫీజ్ పర్యటించారు. ముఖ్యంగా శ్రీనివాసరావుపేటలోని అచ్చయ్య డాబా రోడ్ సెంటర్లో పార్కు వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థానిక అధికారులతో కలిసి కాలినడకన పర్యటించారు. అక్కడ మెయిన్ రోడ్‌లో సిసి కెమెరా పని చేసే తీరును మరియు, ఇతర విషయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.శ్రీనివాసరావు తోటలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని స్థానిక సీఐ హైమారావును వారి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రాత్రి సమయంలో ఒక రక్షక వాహనం, బ్లూ కోర్ట్ సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో బీట్ సిస్టం ఇంప్రూమెంట్ చేయాలి అని ముఖ్యంగా రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ వాహనాలను నిరంతరంగా ఏరియాలో తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ వద్ద సోమవారం రాత్రి అతివేగంగా వస్తున్న లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న వాహనదారుడు అక్కడికక్కడే మతి చెందాడు మతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీని పోలీస్ స్టేషన్‌కి తరలించారు మతుడి వివరాలు సేకరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా మిర్చి యార్డు వద్ద భారీగా మిర్చి లోడుతో ఉన్న వెహికల్స్ రోడ్డుకు ఇరువైపులా ఉండటం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యం'

ప్రజాశక్తి-తాడేపల్లి

వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి సీఎం జగన్, ఎమ్మెల్యే ఆర్కే సారథ్యంలో అభివద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ముగ్గురోడ్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు, వేణు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ఎన్నడూ లేని విధంగా అభివద్ధి పనులు జరిగాయని, ముగ్గురోడ్డులో కొండపై నివసించేవారికి తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్ట ఎస్‌సి సెల్ నాయకులు ముదిగొండ ప్రకాష్, గహసారధులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఉండవల్లిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి :టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లిలో సోమవారం సాయంత్రం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలు, అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాల పట్ల 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అంటూ వాపోతున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు వేశారని అన్నారు. టిడిపి పోరాటాలకు ప్రజలు అండగా ఉండాలని ఏదైనా సమస్య ఉంటే ఈ నెంబర్ కు 92612 92612 మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి లాం నరేష్ నాయకులు దొప్పలపూడి జ్యోతిబాసు, గాదె శ్రీనివాసరావు, దాసరి కష్ణ, గాదె బసిరెడ్డి, రాయపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి-నరసరావుపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ, ఉపాధి, రుణ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకొని జీవన ప్రమాణాలను పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో నవోదయం పథకం లో(పిఎంఈజిపి) ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా లబ్ధి పొందిన సుమారు రూ.6 లక్షల విలువ చేసే టెంట్ హౌస్ వ్యాపారానికి రుణ సౌకర్యం కల్పించారు. నరసరావుపేట పరిధిలోని అరవపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారుడు తలపల శ్రీనివాసరావుకు సామగ్రిని జిల్లా కలెక్టర్ అందజేశారు. శ్రీనివాసరావు 2022 సెప్టెంబర్ 14న దరఖాస్తు చేసుకున్నారు. లబ్దిదారుడు షెడ్యూల్ తెగలకు చెందిన వారు కావడంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని రుణ సౌకర్యం కల్పించడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో సత్వరం రుణం మంజూరు అయ్యిందని నవోదయం నోడల్ అధికారి సంజీవరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేదల కోసం ఉద్యమబాట పట్టిన సత్యమూర్తి

సత్యమూర్తి శివసాగర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు:అసమానతలకు గురైన పేద ప్రజల కోసం సామాజిక న్యాయ స్వయం గౌరవ పోరాట చేసిన వ్యక్తి కేజీ సత్యమూర్తి శివసాగర్ అని భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. సోమవారం అరండల్ పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో సత్యమూర్తి వర్ధంతి కార్యక్రమం నల్లపు నీలాంబరం అధ్యక్షతన నిర్వహించారు. పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ కె.జి సత్యమూర్తి శివసాగర్ విద్యావంతుడుగా, స్కూలు మాస్టారుగా, కవిగా ప్రజా పోరాటాల్లో పని చేశారని అన్నారు. అనేక త్యాగాలకు సిద్ధపడి దళిత ఉద్యమంలో కారంచేడు నుండి అనేక భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా రైతు కూలీల పక్షాన పోరాటాలకు నాంది పలికాడన్నారు. భీమ్ భారత రాష్ట్ర నాయకులు జల్ది మోహన్, మహిళా నాయకురాలు రావినూతల కమలకుమారి, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె. శ్రీనివాసరావు, జి.శ్రీకాంత్, బి. అనిల్, ఎ సుజాతరావు. పి. రమేష్ పాల్గొన్నారు.

మాచర్లలో భారీ ఆంక్షలు!

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. మాచర్ల వదిలి వెళ్లాలని బ్రహ్మారెడ్డిని సోమవారం రాత్రి పోలీసులు గట్టిగా హెచ్చరించారు. ఎక్కడికి వెళ్లాలని బ్రహ్మారెడ్డి పోలీసు అధికారులతో వాగ్వావాదానికి దిగారు. మాచర్ల వదిలి వెళ్లకపోతే శాంతిభద్రతల సమస్య వస్తుందని ఇందుకు మీరే బాధ్యత వహించాల్సి వుంటుందని కూడా హెచ్చరించారు. మాచర్లలో సెక్షన్ 30 అమలు చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు. అయితే టిడిపి నాయకులు మాచర్ల శివార్లలో తమ ఏర్పాట్లు తాము చేసుకుంటున్నారు.

మాచర్లలో గతేడాది డిసెంబరు 16న ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరుగుతుండగా వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చెలరేగాయి. దాదాపు మూడు నెలల పాటు 144 సెక్షన్ కొనసాగించారు. పోలీసుల ఆంక్షలతో ఇప్పటి వరకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ గత నాలుగు నెలల కాలంలో మాచర్లను సందర్శించలేకపోయారు. డిసెంబరు 16న జరిగిన ఘర్షణలో నష్టపోయిన వారిని పరామర్శించేందుకూ ఇంత వరకు టిడిపి సీనియర్ నాయకులు మాచర్లను సందర్శించలేకపోయారు. ఈ నేపథ్యంలో మాచర్లలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంపై పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 16న జరిగిన ఘర్షణల నేపథ్యంలో ముందుజాగ్రత్తగా పలు ఆంక్షలు అమలు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

23 మంది బైండోవర్

పట్టణంలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉన్నందున ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేయొద్దంటూ మాచర్ల రూరల్ పరిధిలో 15 మంది, పట్టణంలో 8 మంది టిడిపి నాయకులను పోలీసులు బైండోవర్ చేశారు. బ్రహ్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పట్టణ శివారు ప్రాంతం గోపాలపురం సమీపంలో టిడిపి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలకు రంగం సిద్ధమైంది ఆ వేడుకలకు టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించేందుకు సమాయత్తం అవుతుండడంతో గతంలో జరిగిన గొడవల దష్ట్యా పోలీసులు పట్టణంలో ర్యాలీలు జరపొద్దని టిడిపి నాయకులను పోలీసులు బైండోవర్ చేశారు.

విఐటి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష -2023 ప్రారంభం

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న విశ్వవిద్యాల వైస్ ఛాన్సలర్ డా ఎస్.వి. కోటా రెడ్డి,

ప్రజాశక్తి - తుళ్లూరు

వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష-2023 ఈ నెల 23 వరకు నిర్వహించే పరీక్షను స్థానిక విఐటి క్యాంపస్‌లో సోమవారం నిర్వహించినట్లు విశ్వవిద్యాలయ డిప్యూటీ డైరెక్టర్(అడ్మిషన్స్)డాక్టర్ జాన్ ప్రదిప్ తెలిపారు. . వెల్లూరు క్యాంపస్, చెన్నై క్యాంపస్, అమరావతి (ఆంధ్రప్రదేశ్) క్యాంపస్, భోపాల్ క్యాంపస్‌లలో అందించే బిటెక్ ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ కోసం ప్రతి ఏడాది కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఈ నెల 23 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మూడు స్లాట్లలో నిర్వహించబడుతోంది. మొదటి స్లాట్ 9 గంటల నుండి 11.30 గంటల వరకు,ొ ండవ స్లాట్ 12.30 గంటల నుండి వరకు 3 గంటల వరకు మూడవ స్లాట్ 4 గంటల నుండి వరకు 6.30 గంటల వరకు నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఆన్‌లైన్ పరీక్ష దేశవ్యాప్తంగా 125 నగరాలు, విదేశాలలో 4 నగరాలలోని పరీక్ష కేంద్రాల నుండి విద్యార్థులు కంప్యూటర్ అథారిత ప్రవేశ పరీక్షకు హాజరవుతారని చెప్పారు. ఫలితాలు తాత్కాలికంగా ఏప్రిల్ 26న డబ్ల్యు,డబ్ల్యు డబ్ల్యు.విఐటి.ఎసి.ఇన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయని, అదే రోజు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.జగదీష్ చంద్ర తెలిపారు. ఈ కౌన్సెలింగ్ 26 ఏప్రిల్ నుండి 14 జూన్, 2023 వరకు ర్యాంకుల ఆధారంగా వివిధ దశలలో నిర్వహించబడుతుందని తెలిపారు.

వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల :పట్టణంలో రహదారి వెంట చిరు వ్యాపారాలు చేసుకుంటున్న నిరుపేదలకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. సేవా సమితి నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన వసుధ ఫౌండేషన్ సహకారంతో ఈ గొడుగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు మండుతున్న ఎండల నుండి చిరు వ్యాపారులకు రక్షణ కల్పించేందుకు ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ మెడికల్స్ అధినేత పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ: పట్టణంలోని పలు చోట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సోమవారం ప్రారంభించారు. మాట్లాడుతూ వేసవి కాలం మొదలు కావటంతో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉందని, వినుకొండ పట్టణంకు వచ్చే పరిశర ప్రాంత ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేశామని,వీటిని ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, నియోజకవర్గ స్థాయి వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ లోచైల్డ్ ఫండ్ ఇండియా " లింకు వర్కర్ స్కీం ప్రాజెక్టు " స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు షేక్ చాంద్ బాషా (సిహెచ్‌సి) కంటి పరీక్ష విభాగ సహాయ అధికారి ఆర్థిక సహకారంతో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ ఎన్. బుచ్చిబాబు మాట్లాడుతూ వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఏఆర్‌టి ముందులను సక్రంగా వాడుకోవాలని సూచించారు, కార్యక్రమంలో ఐసిటిసి ఇంచార్జ్ డాక్టర్ రజాక్, కౌన్సిలర్ కే. సురేష్, ఎల్‌టీ సిహెచ్. రోజా , పి.పి యూనిట్ సిబ్బంది ఎస్. సౌమ్య ,టి.రత్నకుమారి, జోనల్ సూపర్‌వైజర్ బి. నాగేశ్వరరావు, క్లస్టర్ లింకు వర్కర్ వై. ఏడుకొండలు పాల్గొన్నారు.

'వైసిపి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి'

ప్రజాశక్తి- మంగళగిరి

స్థానిక 24,25 వార్డు 14వ సచివాలయం పరిధిలో సోమవారం జగనన్న మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఆప్కోచైర్మన్ , వైసిపి రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వైసిపి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎం. మల్లేశ్వరరావు, అంజి, ఎం.చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గృహసారధులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్ర, తదితర పేర్లతో పని చేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. పాత గుంటూరు సిఐటియు కార్యాలయంలో పి. ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, జీతాల బకాయిల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన దీనస్థితిలో ఉన్నారన్నారు. గత ఐదేళ్లుగా గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలు తదితర పేర్లతో ఆరు వేల వేతనంతో పంచాయతీల్లో కార్మికులను వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. వారిని ఇప్పుడు అనేకచోట్ల తొలగించాలని చూడటం సరికాదన్నారు.గతంలో వీరికి కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ ద్వారా జీతాల చెల్లింపు జరిగేదని, కేంద్రం తన బాధ్యతనుండి తప్పుకోవడంతో వీరి జీతాలు బాధ్యతను పంచాయతీల మీదకు నెట్టివేశారన్నారు. అంతంత మాత్రం ఆదాయాలతో ఉండే గ్రామపంచాయతీలు వీరి జీతాలు ఖర్చు భరించాల్సి రావడంతో చాలాచోట్ల వీరిని తొలగిస్తున్నారని, అలా కాకుంటే పొమ్మనలేక పొగబెట్టినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని గతంలో తాను ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికగా టెండర్ కార్మికులతో సమానంగా జీతాలు చెల్లించాలని, వీరి జీతాల చెల్లింపునకు అవసరమైన నిధులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి డి.వి.నరసింహారావు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనప్పటికీ గ్రామపంచాయతీలలో టెండర్ కార్మికుల ప్రతిపాదనలను ఇంతవరకు ఆమోదించి పై అధికారులకు పంపలేదని, దీనివల్ల కార్మికులు జీతాలు సకాలంలో పొందేందుకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. మే నెల ఆఖరిలోగా జిల్లాలో టెండర్ కార్మికులందరికీ రెన్యువల్ ఆర్డర్లు వచ్చే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచి చెల్లించే విధంగా ప్రతిపాదనలు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు పి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ కార్మికులకు యూనిఫారం, గ్లౌజులు, మాస్కులు, సబ్బులు నూనె తదితర కనీస అవసరాలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు వేమూరి బసవయ్య మాట్లాడుతూ మూడేళ్ల క్రితం రెగ్యులర్ చేసిన కార్మికులలో కొంతమందికి ఇప్పటికీ జీతాలు చెల్లించలేదని నూతన పే స్కేల్ కి అనుగుణంగా వీరికి జీతాలు ఇవ్వాలని, బకాయి జీతాలు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అన్ని మండలాల్లోని పంచాయతీ కార్మికులను సమీకరించి విస్తత ఆందోళనకు సన్నద్ధం కావాలని తీర్మానించారు

మాట్లాడుతున్న నరసింహారావు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని చంద్రాజు పాలెంలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలోని గృహోపకరణాలు దగ్ధం అయిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చంద్రాజు పాలెంలో చోటు చేసుకుంది. సోమవారం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామస్తుడు జడ కనకయ్య కుటుంబం నిద్రిస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగి ఇంటిలోని టివి, ఫ్రిజ్, బట్టలు, సామాన్లు, నగదు అగికి ఆహుతయ్యాయి. అకస్మికంగా మంటలు గమనించిన ఇంటిలోని వారు, ఇరుగుపొరుగు వారు సామాను తీయడానికి ప్రయత్నించినప్పటికీ అప్పటికే కాలి బూడిదయ్యాయి. కూలి పనులు చేసుకుని సంపాదించుకున్న రూ.30వేలు, రూ.లక్షా 50వేలు వస్తువులు కాలిపోయాయని బాధితుడు కనకయ్య తెలిపారు.

నలుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్ : పేకాట స్థావరం పై దాడి చేసి నలుగురు జూదరులను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. సత్తెనపల్లి మండలం వెన్నాదేవి సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ పేకాట స్థావరం పై సోమవారం దాడి చేసి నలుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.7వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

దారిదోపిడీ కేసులో నిందితులకు జైలు, జరిమానా

ప్రజాశక్తి- తెనాలి : దారిదోపిడి కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గతేడాది ఏప్రిల్ ఆరున తెనాలి రైల్వే స్టేషన్ వద్ద, ఒక వ్యక్తిని కొట్టి అతని మొబైల్ ఫోన్ లాక్కున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదు చేశారు. కేసులో నిందితులైన గడ్డం రాజు, చంపల మణికంఠ అలియాస్ పొట్టోడు, మోకర్ల గోపి అలియాస్ ముకిరి గోపి, కన్నెగంటి మోహన్ క్రిష్ణ అలియాస్ చిన్న అలియాస్ ప్రభాస్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో వాదోపవాదాలు పూర్తయిన పిదప నిందితులపై నేరము ఋజువు కావడంతో అదనపు కోర్టు జడ్జి రహంతుల్లా నిందితులకు ఒకొక్కరికి ఆరు నెలలు జైలు, రూ. 400 చొప్పున జరిమానా విధిస్తూ సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి సునీల్ కుమార్ వాదనలు వినిపించారు.

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.58/2020
బిట్వీన్:
తోటా కృష్ణమూర్తి తండ్రి.సూర్యనారాయణ,
డోర్.నెం.16-219, కుమ్మరిపాలెం,
పిడుగురాళ్ళ టౌన్ ...వాది
మరియు
కూరాకుల శ్రీనివాసరావు తండ్రి.పెద నరసయ్య,
డోర్.నెం.152, ఎలిమెంటరీ స్కూలు ఎదురు,
దేవరంపాడు గ్రామము, రాజుపాలెం మండలం
...ప్రతివాది
పై నెంబరు దావాలో పరిహారం నిమిత్తము వాది దావా వేసియుండుట వలన, దావాలోని ప్రతివాది తాను స్వయముగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ ది.25-04-2023న ఉదయం 10-30నిమిషములకు పై కోర్టులో హాజరై తన యొక్క అభ్యంతరములను వ్రాతమూకముగా తెలుపుకొనగలరు. అట్లు హాజరు కాని యెడల ప్రతివాది పరోక్షమునందు దావాను పరిశీలించి తగిన తీర్మానం చేయగలరని పై కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా తెలియచేయమన్నందున తెలియచేయుటమైనది.
ది.15-04-2023,
పిడుగురాళ్ళ,
ఇట్లు
రెడ్డి సాంబశివరావు,
వాది తరపున న్యాయవాది,
సెల్.నెం.9440438199.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.171/2022
కెనరా బ్యాంకు(పూర్వం సిండికేట్ బ్యాంక్),
ములుకుదురు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మేనేజర్, ములుకుదురు, పొన్నూరు మండలం,
గుంటూరు జిల్లా. ...వాది
ఎదిరి
1. షేక్ షంషుద్దీన్,
2. షేక్ ఖాజావలి ...ప్రతివాదులు
టు
1వ ప్రతివాది
శ్రీ షేక్ షంషుద్దీన్, తండ్రి సాలేహా, ముస్లిం,
వయస్సు 45 సంllలు, వ్యాపారము, సాకీన్,
డోర్.నెం.3-10-9, దఫ్‌పేట, పొన్నూరు పట్టణం,
గుంటూరు జిల్లా.
పై నెంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీవసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదులకుగాను శ్రీ కోర్టువారి ద్వారా సమన్లు పింపినను 1వ ప్రతివాది గ్రామములో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 1వ ప్రతివాది పై శ్రీకోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్/ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని ది.27-04-2023కి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10-30 గంllలకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.
వాయిదా తేది:27-04-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
పొన్నూరు,
తేది:17-04-2023.
ఇట్లు
దేవరపల్లి కోటేశ్వరరావు, బి.ఎ,ఎల్.ఎల్.బి.,
న్యాయవాది, పొన్నూరు-522124,
సెల్.9347073492

బాలోత్సవం ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

మే 5 నుండి 14 వరకు మ్యాజిక్‌లో అరవింద హైస్కూల్లో శిక్షణ

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో మే 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు మ్యాజిక్ నేర్చుకుందాం రండి పేరుతో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం అధ్యక్షులు వివి ప్రసాద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీపతిరాయ్, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి తెలిపారు. బైపాస్-రోడ్డు డిమార్టు వద్ద గల అరవింద హైస్కూల్లో పది రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు. మ్యాజిక్ శిక్షణకు తమ పాఠశాల వేదిక కావడం ఆనందంగా ఉందని అరవింద హైస్కూల్ ప్రిన్సిపల్ బి.ఇంద్రాణి చెప్పారు. సోమవారం మ్యాజిక్ క్యాంపుకు సంబంధించిన కరపత్రాలు, మెటీరియల్‌ను ఆమెకు నిర్వాహకులు అందజేశారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు బ్రోచర్లు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఎనిమిది సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు మాత్రమే మ్యాజిక్‌లో శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు మాత్రమే మ్యాజిక్ నేర్పబడుతున్నట్లు తెలిపారు. మ్యాజిక్ రంగంలో ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రఖ్యాత ఇంద్రజాలకులు క్రాంతికార్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ వర్కుషాపు జరుగుతుందని వెల్లడించారు. ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, అయితే మ్యాజిక్‌కు సంబంధించి మెటీరియల్ విద్యార్థులకు ఇవ్వడం కోసం వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మ్యాజిక్ నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథం అలవడుతుందని, ఆత్మగౌరవం పెంపొందడంతో పాటు తమపై తమకు విశ్వాసం కలుగుతుందని తెలిపారు. మ్యాజిక్ నేర్చుకోవడం వల్ల సమాజంలో ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. ఏప్రిల్ 30వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇందుకు క్రాంతికార్ 6301217365, గాదె సుబ్బారెడ్డి 9866029486లకు సంప్రదించి పేర్లు నమోదు చేసకోవాలని కోరారు. శిక్షణలో పాల్గొనే విద్యార్థులను వారి తల్లిదండ్రులు, బంధువులు తీసుకొచ్చి తీసుకెళ్లాలని కోరారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఇంద్రాణి, సుబ్బారెడ్డి తదితరులు

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	1,50,569
మిర్చి ఎగుమతి :	140,783
మిర్చి నిల్వ :	98,276

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9000 - 23000
నెం.5	12000 - 22500
273	10,500 - 21000
341	11000- 26500
4884	17000 - 19500
సూపర్-10	13000- 20500
నాన్ ఎసి	
తేజ	9000 - 23000
బడిగి	9000 - 26000
దేవనూరు డీలక్స్	12000 - 23000
తాలుకాయలు	6000 - 13500

ఆ పార్టీలను రాష్ట్రం నుండి పారదోలండి

పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి

ప్రజాశక్తి-నరసరావుపేట

రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామ్య వ్యవస్థలో విరుద్ధమని దీనిపై ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదపక పోవ డం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడ మేనని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి విమర్శిం చారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలో తీసుకు వచ్చేందుకు, అదే విధంగా పార్టీ బలో పేతానికి అన్ని స్థాయిలలో కమిటీల నియామకానికిగాను ఈ సమీ క్షా సమా వేశం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. సమావేశానికి డిసిసి ప్రెసిడెంట్ అలె గ్జాండరు సుధాకర్ అధ్యక్షత వహించారు. మస్తాన్‌వలి మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు గురించి ప్రస్తావించారు. అధికార వైసిపి, టిడిపి, జనసేనలను రాష్ట్రం నుండి పారద్రోలా లని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నియమించిన కమిటీలు నిష్పక్షపాతంగా పనిచేయా లని సూచించారు. సమావేశంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు యలమందారెడ్డి, మాచర్ల ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి, సత్తెనపల్లి చుక్కా చంద్రపాల్, పెదకూర పాడు పి.నాగేశ్వరరావు, వినుకొండ పిసిసి డెలిగేట్ సిహెచ్ సత్య నారా యణ, చిలకలూరిపేట రాధ పాల్గొన్నారు.

ఎంబిటిఎస్‌లో పాలీసెట్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష 'పాలీసెట్-2023' రాస్తున్న విద్యార్థులకు నల్లపాడు, ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజీలో మే 18వ తేదీ నుండి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి శిక్షణా తరగతులతో పాటు ఉచితంగా స్టడీ మెటీరియల్, వసతి సౌకర్యం కల్పిస్తామని, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సదుపాయమూ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు నరేష్ : 9885443624, రామయ్య : 9703523 380 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

యుటిఎఫ్ కార్యాలయంలో పాలీసెట్, ఎపిఆర్‌జెసికి ఉచిత శిక్షణ కేంద్రం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పాలీసెట్, ఎపిఆర్‌జెసి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి తెలిపారు. ఈ మేరకు పోస్టర్లను స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాసిం పీరా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, యుటిఎఫ్, జెవివి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను ఏర్పాటు చేశామని చెప్పారు. 20వ తేదీ నుండి శిక్షణను ప్రారంభం అవుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.సాయికుమార్, యుటిఎఫ్ పిడుగురాళ్ల మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు ఎంవి సాంబశివరావు, దయాకర్, జమాల్, కెవిఎస్ ప్రసాద్, ఎస్‌కె బాజీ పాల్గొన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి

ప్రజాశక్తి-రాజుపాలెం

మండలం పరిధిలోని కొండమోడులో గల కేఎన్‌ఆర్ విద్యాసంస్థలలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు కోనేటి.నరసింహారావు, బాడిస మస్తానరావు ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకష్ణన్ ఆలోచనలు నేటి తరాన్ని ఎంతో ప్రభావం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాదినేని నరసింహారావు, దేపంగి. సురేషు, జె.వీరాంజనేయులు, సి హెచ్ శ్రీనివాస రావు, బి.మల్లేశ్వరి, షేక్. రజియ పాల్గొన్నారు.

ఎడ్ల పందేలు నిర్వహించడం అభినందనీయం

ప్రజాశక్తి - వినుకొండ

శ్రీ మదమంచిపాటి వీరాంజనేయస్వామి తిరుణాళ్ల సందర్భంగా జాతీయ స్థాయి ఎద్దుల పందేలను వైసిపి సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే, మక్కెన మల్లికార్జునరావు ప్రతి ఏటా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మదమంచిపాడులో నిర్వ హిస్తున్న ఎడ్ల పందేల కార్యక్రమానికి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించి, ఎద్దులను వీక్షించారు. జంగాను ఎద్దుల యజ మానులు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు.

మోడీని గద్దె దించండి .. దేశాన్ని కాపాడండి

- ప్రచారభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ
- సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న దేశ ప్రధాని మోడీని గద్దె దించాలని, దేశాన్ని కాపాడాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. సోమవారం స్థానిక పుతుంబాక భవన్ ఆవరణలో

చిలకలూరిపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ఆయన ప్రచారభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు జరిగే ప్రచారబేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెట్రోల్ డీజిల్ ధరలు,గ్యాస్ ధరలు, పెంచారని, పన్నుల భారాలను ప్రజలపై మోపారని విమర్శించారు. ప్రజా సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా అధాని , అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ,మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పూర్తి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని అన్నారు. చెత్త పన్ను, ఆస్తి పన్నుతో పేరుతో ప్రజలపై మరిన్ని భారాలను మోపుతోందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నా జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయని అన్నారు.. ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు నిర్వహిస్తున్న రాజకీయ ప్రచారభేరిలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, గుంటుపల్లి రజిని, పెదిరాజు, జడ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి విజయకుమార్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బిజెపి పాలన అంతం కోసం కలసికట్టుగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 'ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం–దేశాన్ని కాపాడు కుందాం' అనే నినాదంతో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి ప్రారంభించారు. ముందుగా స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరపత్రాలు పంచుతూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో చిలకలూరిపేట పట్టణంతో పాటు నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట మండలాల్లో 3 రోజుల పాటు 'ప్రచారభేరి' కొన సాగనున్నట్లు చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి వారిపై మోయలేనంత భారాలు మోపుతున్నారంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు సాతులూరి బాబు, విల్సన్, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేటలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాభేరి వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వర రావు మాట్లా డుతూ ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజికన్యాయం వంటి గొప్ప విలువలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. మండల కార్యదర్శి ఏనుల మధు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్, ఎల్ఐసి, ఎయిర్ ఇండియా, రైల్వే, ఓడరేవులు, గనులు, విద్యుత్ వంటి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో పాటు ఆదానికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు ఎస్. ఏడుకొండలు, ఎఐటియుసి నాయకులు ప్రసాదు నరసింహారావు, ఈశ్వరరావు, నాగేశ్వరరావు, జయన్న పాల్గొన్నారు

అచ్చంపేటలో ప్రచారభేరి కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

'జగనన్నకు చెబుదాం' కు 54 ఫిర్యాదులు

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగన్నన్నకు చెబుదాం కార్యక్రమానికి 54 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలకు సం బంధించి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

'స్పందన'లో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు అదనపు ఎస్పీ(ఏఆర్),ఏఆర్ డిఎస్పీ ,ఇతర అధికారులు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్ర రాజు,డిఎస్పీలు విజయభాస్కర రావు,ఆదినారాయణ, రవి చంద్ర ,జయరాం ప్రసాద్,ఏఆర్ డిఎస్పీ చిన్నికష్ణ, సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీ ఇచ్చేందుకు వచ్చిన వికలాంగునికి సహాయం చేస్తున్న పోలీసులు

పెద్దదిక్కు లేకపోవడంతో బెదిరిస్తున్నారు

తనకు పెద్దదిక్కు ఎవరూ లేకపోవడంతో సమీప బంధువులైన బత్తుల శంకర్ అతని కుమార్తె రమాదేవిలు తనను కొట్టి, దుర్భాషలాడి తన వద్ద ఉన్న పదివేల రూపాయలు నగదు, బంగారు ఆభరణాలను ,ఇంటి పట్టా, పొలం కాగితాలను. ప్రామిసరీ నోట్లు తీసుకుని దిక్కున చోట చెప్పుకోమంటూ బెదిరిస్తున్నారని కారంపూడి మండలం పోతురాజుగుట్టకు చెందిన పొట్టేళ్ల శాంతమ్మ ఎస్పీకి ఫిర్యాదు చేశారు.ఇదేమని గట్టిగా నిలదీస్తే తలకాయ పగలగొట్టారని దీనిపై కారంపొడి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని, తనకు న్యాయం చేయాలని ఎస్పీని వేడుకున్నారు.

పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

స్థల వివాదం నేపథ్యంలో అక్రమంగా దాడి చేసిన బంకా సుబ్బారావు, బంకా చిన్నా, బంకా రవికుమార్, బంకా ప్రభాకర్, బంకా ప్రసన్న, బంకా కిరణ్, ఏసుపోగు సుందర్రావు, బంకా భూలక్ష్మి, సిహెచ్ శిరోమణి,బంకా మరియమ్మ పై అమరావతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అమరావతి మండలం అత్తలూరు గ్రామానికి చెందిన సిహెచ్ వినయ్ కుమార్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తుల నుండి వేధింపులు మరింత ఎక్కువయ్యాయని, వివాదానికి కారణమైన స్థలంపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని, దీనికి సంబంధించి ఆధారాలు ఉన్నాయని చెప్పినా పోలీసులు కేసు నమోదు చేయలేదని ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

అర్జీదారులకు భోజనాలు ఏర్పాటు చేసిన శ్రీ దత్త హాస్పిటల్ అధినేత డాక్టర్ కృష్ణ కాంత్ ను అభినంధిస్తున్న పోలీస్ సిబ్బంది

వక్ఫ్ బోర్డు భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - తాడికొండ

వక్ఫ్ బోర్డుకు చెందిన భూములను అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని జిల్లా వక్ఫ్ బోర్డు అధికారి షేక్ ముక్తార్ బాషా హెచ్చరించారు. సోమవారం తాడికొండ శివారు బడేపురం గ్రామంలోని వక్ఫ్ బోర్డు భూములను అక్రమిస్తున్నారన్న సమాచారం మేరకు ఆయన స్థలాలను పరిశీలించారు. ముందుగా తహసీల్దార్ ఫణింద్రబాబును కలిసి వక్ఫ్ బోర్డుకు చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని సంరక్షించాలని, భూములను సర్వే నిర్వహించాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ సంబంధిత వీఆర్వో, మండల సర్వేయర్‌కు అదేశాలు జారీ చేసి విచారణ చేపట్టాలన్నారు. అనంతరం సర్వే నెంబరు 1476లో 65 సెంట్ల భూమి, సర్వే నెంబరు 1486లో 10.63 ఎకరాల భూమిని క్షేత్ర పరిశీలన చేశారు. అయితే వక్ఫ్ బోర్డు భూముల వద్ద ఉన్న ఇద్దరు వ్యక్తులను ఇక్కడు ఎందుకు ఉన్నారు. భూములను ఎందుకు బాగు చేస్తున్నారని, 65 సెంట్ల స్థలానికి పెన్సింగ్ ఎందుకు వేశారని ప్రశ్నించారు. ఈ భూముల సంరక్షకులు తమ కుటుంబ సభ్యులని, వ్యవసాయ భూములను ఆక్రమిస్తున్నారని వాటిని కాపాడటానికి ఫెన్సింగ్ వేశామని, వ్యవసాయం చేయటానికి భూమిని సరిచేశామని వారు చెప్పారు. దీంతో వక్ఫ బోర్డు అధికారి మాట్లాడుతూ మీరు వక్ఫ్ బోర్డు కు లిఖిత పూర్వకంగా సమాచారం ఇవ్వాలని, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని, మీ అంతట మీరు ఫెన్సింగ్ వేయటం, భూములు బాగుచేయటం తప్పని అగ్రహం వ్యక్తం చేశారు. లిఖిత పూర్వకంగా తెలియజేసి, రెండు రోజుల్లో బోర్డులు ఏర్పాటు చేసిన అనంతరం మీకు పర్మిషన్లు ఇస్తారని పేర్కొన్నారు. అంతే కాకుండా తాడికొండలో ప్రధాన రహదారిపై పీర్ల చావిడి స్థలంలో షాపులు నిర్మించిన వ్యక్తిపై కేసులు పెట్టలని వక్ఫ బోర్డు స్పెషల్ ఆఫీసర్ అదేశాలు జారీ చేశారని తెలిపారు. తాడికొండ సీఐ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లామని స్పష్టం చేసారు. వక్ఫ బోర్డు అధికారి వెంట మండల సర్వేయర్ బాబురావు, వీఆర్వో మాల్యాద్రి ఉన్నారు.

భారాల బిజెపిని గద్దె దించాలి

సిపిఎం, సిపిఐ ప్రచార భేరీలో నాయకుల పిలుపు

మంగళగిరి ప్రచార భేరీలో మాట్లాడుతున్న పాశం రామారావు

గుంటూరు సభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, వేదికపైన నళినికాంత్ తదితరులు

తెనాలి ప్రచారభేరీలో పాల్గొన్న ఎన్.భావన్నారాయణ, జంగాల అజయ్‌కుమార్ తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి విధానాలపై సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మంగళగిరి పట్టణంలో 16, 18, 19, 20 వార్డుల్లో పాదయాత్రలో జరిగాయి. భార్గవ్ పేటలో పాదయాత్రని ప్రారంభించి రామారావు మాట్లాడారు. బిజెపి విధానాల వలన నిత్యవసర వస్తువులు ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. 2014 సంవత్సరంలో గ్యాస్ ధర రూ. 500 ఉండగా, ప్రస్తుతం రూ.1200 ధర పలుకుతుందని అన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలు అనుసరిస్తూ పేదలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశ్ సంపదను ఆదాని అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో బిజెపిని ఒంటరి పాటు చేసి దేశం నుండి బిజెపిని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈనెల 24 తేదీన మంగళగిరిలో జరిగే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నేత బిజెపి విధానాలను బలపరుస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య , సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఎస్ఎస్ చేంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, సిపిఎం భార్గవ్ పేట నాయకులు గుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపియం, సిపిఐ ప్రచార భేరి కార్యక్రమంలో సోమవారం స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు హనుమంతరెడ్డి, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ తదితరులు ప్రసంగించారు. సిపిఐ నాయకులు అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ముప్పాళ్ల నాగేశ్వరారవు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక సామాన్యులపై భారాలు మోపుతూ, పెట్టుబడిదారులకు రుణాలు మాఫీ చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే ప్రజలకు ఉపశమని పేర్కొన్నారు. తొలుత ఉదయం గుజ్జనగుండ్ల, ఎస్‌వి ఎన్ కాలనీ, నేతాజి నగర్ ప్రాంతాల్లో ఆయా పార్టీల నాయ కులు, కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీనివాసరావు, సిపిఐ నగర కార్యదర్శివర్గసభ్యులు హనుమంతరావు, సిపిఎం, సిపిఐ నాయ కులు షేక్ ఖాశింవలి, ఖాషిం షహీద్, బి.సత్యనారాయణ, నికల్సన్, ముత్యాలరావు, వెంకట్రావు, వెంకటేశ్వరెడ్డి పాల్గొన్నారు

ప్రజాశక్తి -తెనాలి :కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్పొరేట్లకు అంటగాగుతూ ప్రజాప్రయోజనాలను దెబ్బతీస్తుంటే ప్రాంతీయ పార్టీలు ప్రశ్నించకపోవడం బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవన్నారాయణ అన్నారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచార యాత్ర నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను మోడీ సర్కార్ కార్పొరేట్లకు దోచిపెట్టె పనిలో ఉందని, అంబానీల సేవలో తరిస్తుందని ఎద్దేవా చేశారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు 67 మంది రాజీనామాలు, 22 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెగ నమ్మేందుకు బిజెపి సర్కార్ పూనుకోవడం దుర్మార్గం అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ములక శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్ వలి, చెరుకుమల్లి సింగారావు, ఎన్ రాజ్యలక్ష్మి, పాశం వెంకటేష్, పల్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న రఘురామిరెడ్డి

నేడు దండా ప్రసాద్ సంస్మరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ మాజీ గౌరవాధ్యక్షులు దండా ప్రసాద్ ప్రథమ వర్ధంతి మంగళవారం గొరిజవోలు గ్రామంలో జ్యోతిర్మయి టెక్స్‌టైల్‌మిల్లులో నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, కార్యదర్శి సామినేని కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం అసోసియేషన్ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ 18న ప్రసాద్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారని తెలిపారు. గత ఏడాది కాలంలో ఆయన పేరున పలు సేవా కారక్రమాలు నిర్వహించి నట్టు వివరించారు. అసోసియేషన్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రసాద్ తండ్రి దండా బ్రహ్మానందంమాట్లాడుతూ ప్రసాద్ పేరున రూ.5కోట్లతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. పేదలను, కార్మికులు ప్రసాద్ ఎంతో ఆదరించే వారని అన్నారు. ఈ సమావేశం లో అసోసియేషన్ నాయకులు సత్యనారా యణ, చలపతిరావు, కె.వి.రెడ్డి పాల్గొన్నారు.

23న ఘంటసాల చైతన్య వేదిక మహాసభలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక 12వ జాతీయ మహాసభలు ఈనెల 23వ తేదీ గుంటూరు నగరంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక బ్రాడీపేట యుటిఎఫ్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్సీ లక్ష్మణరావు, వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలతో కూడా కూడిన మానవీయ సమాజం ఏర్పడాలంటే విద్య, కళలు ద్వారా సాంస్కతిక విప్లవం జరగాలనే భావనతో జన విజ్ఞాన వేదిక, స్టెప్పు, ప్రగతి నారీశక్తి, అవగాహన సంస్థల సహకారంతో 'మానవుడే మహనీయుడు' అంశంతో ఒకరోజు వర్క్ షాప్ స్థానిక రాజీవ్ గాంధీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళలు, సాంస్కృతిక రంగాలపై గ్లోబలైజేషన్ ప్రభావం, తెలుగు భాష సంస్కృతుల పరిరక్షణ ప్రజల ప్రభుత్వాల కర్తవ్యం తదితర అంశాలపై మేధావులతో చర్చతో పాటు 100 సినీ, దేశభక్తి, అభ్యుదయ చైతన్య గీతాల సంగీత విభావరి రోజంతా జరుగుతుందన్నారు. నగరంలోని విద్యావంతులు, కళాకారులు, సంగీతాభి మానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో నర్రా రాజశేఖర్, ఆలా అనంత రామయ్య, షేక్ సుభాని, కె ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు

సమిష్టి కృషితో టెన్త్ పరీక్షలు విజయవంతం : డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగటానికి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకొని కృషి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా పరిశీలకులుగా పి.పార్వతి సలహాలు, సూచనల వల్ల ఎటువంటి అవాంఛనీయ ఘటనలూ జరగలేదన్నారు. పరీక్షలకు సహకరించిన డిఆర్‌ఒ, పోలీసు అధికారులకు, మున్సిపల్, మెడికల్ అండ్ హెల్త్, పోస్టల్ సిబ్బంది విద్యాశాఖ అధికారులకు, స్క్వాడ్ సిబ్బందికి, హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ఈనెల 19వ తేదీ నుండి స్టాల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే స్పాట్ వ్యాల్యుయేషన్ ఉత్తర్వులు అందుకున్న ఉపాధ్యాయులంతా విధులకు హాజరు కావాలని స్పష్టం చేశారు.

స్పాట్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నగరంపాలెంలోని స్టాల్ గరల్స్ హైస్కూల్లో 19వ తేదీ నుండి నిర్వహిస్తున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి హాజరవుతున్న ఉపాధ్యాయులకు మౌలిక సదుపాలు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ కోరారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజకు యుటిఎఫ్ నాయకులు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, వేసవిలో ఎండలు, వడగాలుల తీవ్ర ఎక్కువగా ఉన్నందున ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. గతంలో ఒకే గదిలో ఎక్కువ మంది ఉపాధ్యాయుల్ని ఉంచి, సరైన గాలి, వెలుతురు లేకుండా ఇబ్బంది పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. జిల్లాల విభజన నేపథ్యంలో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గినందున పేపర్లు దిద్దే ఉపాధ్యాయులకు ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా చూడాలన్నారు. అలాగే త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు మరుగుదొడ్ల విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. డిఇఒను కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు కె.రంగారావు ఉన్నారు.

పవన్‌కు రోడ్ మ్యాప్ జెపి నడ్డా ఇస్తారు

జనసేన, బిజెపి వేదిక పంచుకోకపోవడం రాజకీయ వ్యూహమే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు రోడ్ మ్యాప్‌ను తమపార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఇస్తారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. సోమవారం గుంటూరులో బిజెపి నాయకుడు డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ఆధ్వర్యంలో సోము వీర్రాజు ఆధ్వర్యంలో పలువురు బిజెపిలో చేరారు. సోము వీర్రాజు మాట్లాడుతూ జనసేన, బిజెపి నేతలు ఒక వేదికపైకి రాకపోవడం రాజకీయ వ్యూహంలో భాగమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ లిక్కర్ కేసు, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చట్టం తన పని తను చేస్తుందని ఇందులో సిబిఐ, ఈడికి లేని పోని అంశాలను ఆపాదించాల్సిన అవసరం లేదన్నారు. లిక్కర్ పాలసీ లో అడ్డంగా ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ అడ్డంగా దొరికిపోయి ఇప్పుడు బుకాయిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కాశ్మీర్ ప్రజలు సంతోషంగా ఉన్నారని. కాశ్మీర్ లో టెర్రరిస్టు అనే వారే లేకుండా పోయారని తెలిపారు. పేదప్రజలందరికీ రేషన్ బియ్యం ఉచితంగా ఇవ్వాలని ప్రధాని మోడీ రాష్ట్రాలకు సూచించారని కానీ రాష్ట్రప్రభుత్వం కొన్నిచోట్ల సన్నబియ్యం ఇవ్వకుండా సాధారణ రకాలు ఇస్తుందన్నారు. రేషన్ బియ్యం సరఫరాలో ఏటా రూ.5 వేల కోట్ల కుంభకోణం జరుగుతుందన్నారు. రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు తరలిపోతున్నాయని అన్నారు. గుంటూరు జిల్లా అమరావతి లో కృష్ణానదికి అడ్డంగా రోడ్డు వేసి గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను లెక్క చేయకుండా ఇసుక తరలింపు జరుగుతుందన్నారు. అడ్డు కోబోయిన బీజేపీ రాష్ట్ర నాయకులపై వైసిపి నాయకులు దాడి చేశారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు కేసులు నమోదుచేయకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు.

వ్యవసాయ అధికారులకు విత్తన డీలర్లూ సహకరించాలి

- నకిలీ, నాణ్యతలేని విత్తనాలను నివారించండి
- ఖరీఫ్-2023 విత్తన సరఫరాపై సమీక్షలో కలెక్టర్

ప్రజాశక్తి-నరసరావుపేట

జిల్లాలో ప్రధాన వాణిజ్య పంటలైన పత్తి, మిర్చికి సంబంధించిన నకిలీ, నాణ్యతలేని విత్తనాల నివారణకు వ్యవసాయ శాఖ అధికారులకు విత్తన డీలర్లు కూడా సహకరించాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పత్తి, మిర్చి పంటల విత్తన ఉత్పత్తిదారులు, డిస్ట్రిబ్యూటర్లతో ఖరీఫ్-2023 విత్తన సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగుకు విత్తనాలు ప్రధాన మూల పదార్థాలని విత్తనం తేడా వస్తే రైతు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వ్యవసాయ సీజన్ కోల్పోతారని అన్నారు. జిల్లాలోని ఉత్పత్తిదారులు, డీలర్లు అవసంమైన నాణ్యమైన పత్తి,మిరప విత్తనాలు సకాలంలో రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తన సరఫరాలో ఎటువంటి ఇబ్బంది రైతులు కలగకుండా నిర్ణీత ధరలలో అందించాలని ఆదేశించారు. ఆర్బికేల ద్వారా అన్ని డిమాండ్ ఉన్న కంపెనీ విత్తన రకాల సరఫరా చేసే విధంగా ఆ కంపెనీలకు ఎంఒయు ఇవ్వాలని ఎపి సీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్యను ఆదేశించారు. ఆయా మండల కేంద్రాల్లోని గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు విత్తనాలు చేరే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు.ప్రస్తుత రబీలో నీటి తడి లేక ఎండిపోతున్న పంటలు కాపాడేందుకు 6 టి.ఎం.సి ల నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కమీషనరేట్ జెడిఎ కృపాదాస్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జాన్ బెన్ని, ఏడీఏలు విత్తన కంపెనీ ఉత్పత్తిదారులు, డీలర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని వ్యవసాయ కమిషనరేట్ జెడిఎ విడివి కృపాదాస్ విత్తన డీల ర్లకు సూచించారు. 2023 ఖరీఫ్ సీజన్ ముందస్తు విత్తన ప్రణాళికపై విత్తన కంపెనీల డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లకు సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడిఎ మాట్లాడుతూ రైతులకు ప్రత్తి, మిరప నాణ్యమైన విత్తనాలను నిర్ణీత ధరలకు సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులకు కావాల్సి పత్తి,మిరప విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి, నిర్ణీత ధర కంటే అధికంగా విక్రయించే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కంపెనీల డీలర్లు, డిస్ట్రిబ్యూటర్స్ కూడా రైతులకు ఏ రకమైన విత్తనాలు అవసరమో వాటి కొరత లేకుండా రైతుకు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రము ద్వారా సరఫరా చేయాలని ఎపి సీడ్స్‌కు సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి మాట్లాడుతూ గత ఏడాది పత్తి , మిరప పంటల్లో వచ్చిన దిగుబడుల ఆధారంగా, రైతుల సుముఖత మేరకు ఇప్పటికే ప్రతి మండలం నుండి రైతులకు పత్తి, మిరపకు సంబంధించి ఏ కంపెనీ విత్తనం, ఎంత మొత్తంలో కావాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం ఎడిఎ రవికుమార్,సత్తెనపల్లి ఎడిఎ ఎస్.శ్రీధర్ రెడ్డి, పల్నాడు, ఎపి సీడ్స్, డిఎం జి.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక రైల్వే స్టేషన్ లోని ఆటోస్టాండ్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికులు, సేద తీరేందుకు వచ్చిన వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు హర్షణీయ మన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వైసిపి నాయకులు, ఆటోస్టాండ్ యూనియన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు సన్మానించారు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి-నరసరావుపేట

స్థానిక శివుడి బొమ్మ సెంటర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొత్తూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. చలివేంద్రాన్ని మురళి పెయింట్స్ దాతల సహాయ సహకారాలతో సోమవారం ప్రారంభించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ వైసిపి నాయకులు కార్యకర్తలు, కార్పొరేషన్ చైర్మన్లు, వార్డు ఇన్‌ఛార్జిలు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయాలనే ఆలోచన గొప్పది

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సేవ చేయాలనే ఆలో చన చాలా గొప్పదనీ సత్తెన పల్లి రూరల్ సిఐ ఉమేష్ అన్నారు. మండలంలోని బొల్లవరం అడ్డరోడ్డు వద్ద హోంగార్డు సుభాని ఏర్పా టు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారం భిం చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పదని, ఇరవై ఏళ్ల నుంచి ప్రతి ఏడాది సుభాని చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని ప్రశంసించారు. తన ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తూ ఖాళీ సమయంలో చలివేంద్రం వద్దే ఉండి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ హిమా మ్, రైటర్ మాధవరావు, ఎమ్.శ్రీనివాసరెడ్డి, దమ్మాలపాడు గ్రామపెద్దలు అర్జునరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గురజాలలో ప్రతి ఇంటికీ కుళాయి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వైసిపి ప్రభుత్వంలోనే మహిళాభివృద్ధి జరిగిందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని కరాలపాడులో సోమవారం గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గురజాల నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, నియోజకవర్గంలో దాచేపల్లి, గురజాలను మున్సిపాలిటీగా చేశామని, పిడుగురాళ్లలో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశామని, త్వరలోనే గురజాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా కృష్ణ నది నీటిని అందిస్తామని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని అధికారులను కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. సోమవారం ఆయా శాఖల ప్రత్యేక అధికారులతో, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అంతర్గత అంశాల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.అభివృద్ధి పనులలో వెనుకబడ్డ 10 మండలాల అధికారులతో అనుసరించాల్సిన అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వ పనుల్లో ఎక్కడా ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్, ఇ-కెవైసి కార్డులు అప్ డేట్ వంద శాతం పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీలకు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు, గ్రామాలను మ్యాపింగ్ చేసి పనులు జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో సుస్థిర అభివృద్ధి సాధించడం కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా నిబంధనలు అనుసరించాలని ఆదేశించారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు త్వరితగతిన ఆధార్ అప్ డేట్ చేసిన తరువాత వచ్చిన కార్డులను బాల ఆధార్ యాప్(బి.ఓ.పి) లో అప్ డేట్ చేయాలని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఒపి సంఖ్యను పెంచాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ఎన్.సి.డి సర్వేలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆ వివరాలను రూపొందించిన యాప్ లో అప్ డేట్ చేయాలని చెప్పారు.

అన్ని సచివాలయాల్లో తప్పని సరిగా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని, అందులో 'ఫ్యామిలీ డాక్టర్' వచ్చి వెళ్ళే సమాచారం ఉండాలని, వెలుగు ఎపిఎంలు తప్పని సరిగా ప్రతీ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలన్నారు. సమా వేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మండలాల అధికారులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

ఘనంగా దేవాలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పట్టణంలోని తాలూకా ప్రాంగణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి అంబటి రాంబాబుకు వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. సుమారు 1500 మందికి అన్నదానం చేశారు. అనంతరం మంత్రి అంబటి రాం బాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ సిఐ రామిశెట్టి ఉమేష్, పట్టణ సిఐ యు.శోభన్ బాబు, రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ,తహశీల్దార్ కె.నగేష్ పాల్గొన్నారు.

'తాడేపల్లి ప్యాలెస్ లింక్‌ను బయట పెట్టండి'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై తప్పుడు కథనాలను నిరసిస్తూ సోమవారం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రోడ్డు పై సాక్షి పత్రిక ప్రతులను టిడిపి నాయకులు తగులబెట్టారు. గురజాల మాజీ ఎమ్మెల్యే యంపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీటిని తగులబెట్టి నిర సన తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడానికి వైఎస్ జగన్ తమ సొంత పత్రిక 'సాక్షి'లో చంద్రబాబునాయుడుపై 'నారా సుర రక్తచరిత్ర' పేరిట తప్పుడు కథనాలను ప్రచురించారని ఆరోపించారు. సొంత బాబాయి వైయస్ వివేకానందరెడ్డిని చంపి, గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించారని అన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపి అవి నాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డే కాకుండా తాడేపల్లి ప్యాలెస్ లింకును కూడా సిబిఐ అధికారులు బహిర్గతం చేసి, అరెస్టు చేయాలని కోరారు.

ఎన్‌టిఆర్, సుబ్బయ్య విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- నూజెండ్ల

మండలంలోని కమ్మవారిపాలెంలో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్,మాజీ సర్పంచ్ మెదరమెట్ల సుబ్బయ్యల విగ్రహాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, పత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు,మాచర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్సేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహానేత ఎన్టీ రామారావు అని అన్నారు. ఎన్టీఆర్ పాలనలో ఎంతో మంది బిసి,ఎస్సి,ఎస్టి,మైనార్టీ వర్గాలకు చెందిన వారు రాజకీయంగా ఎది గారన్నారు. అలాంటి తెలుగుదేశం పార్టీ

పచ్చజెండా కింద పని చేయడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. మాజీ సర్పంచ్ మేదరమెట్ల సుబ్బయ్య గ్రామానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల టిడిపి అధ్యక్షులు ఎం.మురళీకృష్ణ, సీనియర్ నాయకులు ఎల్. వెంకట్రావు, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో రేపు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-నరసరావుపేట

స్థానిక షాదీఖానాలో బుధవారంజరగనున్న ఇఫ్తార్ విందుకు ముస్లింలు హాజరుకావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రకాష్ నగర్ పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనారిటీ నాయకుల సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. స్నేహానికి దాన గుణానికి ప్రతీక రంజాన్ పండుగ, అని అన్నారు. ఇఫ్తార్ విందుకు వైసిపి సినీ ఆటోగ్రఫీ చైర్మన్ ఆలీ, కలెక్టర్ ఎల్.శివ శంకర్,ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి, ఎంపి లావు శ్రీకృష్ణదేవ రాయలు తదితరులు పాల్గొంటారని చెప్పారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న కార్యదర్శి బి నాగయ

నాగులపాడు అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలోని నాగులపాడు అంగన్‌వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పాలపర్తి శ్రీలక్ష్మి , పంచాయతీ కార్యదర్శి బి నాగయ్య సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు వంటి వాటిని పరిశీలించారు. విద్యుత్ మీటరు లేని అంశాన్ని అంగన్‌వాడీ టీచర్ వారి దృష్టికి తీసుకువెళ్లగా సచివాలయంలో అప్లై చేయమని సూచించారు.

అవగాహన కల్పిస్తున్న సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వారు నిర్వహించారు. గ్రామంలోని రైతులకు పంచగవ్య, ఘన జీవామృతం ఏ విధంగా తయారు చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈ వ్యవసాయం వలన రైతులకు పెట్టుబడులు తగ్గి, భూసారం పెరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రతి ఒక్క రైతులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు పూజిత, షహనాజ్, కీర్తన , రైతులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో చెక్కబల్ల బండిని అందజేస్తున్న టిడిపి నాయకులు

చిరు వ్యాపారికి చెక్కబల్ల బండి అందచేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లికి చెందిన చిరు వ్యాపారి తల్లిబోయిన జ్యోతికి సోమవారం టిడిపి నాయకులు చెక్కబల్ల బండిని అందజేశారు. అద్దె బండిపై చిరు వ్యాపారం చేసుకుంటున్న తనకు బండి కావాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు అర్జీ రూపంలో విన్నవించుకున్న జ్యోతికి నారా లోకేష్ సహకారంతో బండి అందజేసినట్లు టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు ఎం.అబ్రహం, క్రిస్టియన్‌సెల్ నాయకులు ఎం.రాజేష్, రైతు నాయకులు ఎస్. శ్రీనివాసరావు, తెలుగు మహిళా నాయకురాలు డి. అరుణ, కాజా భరత్ కుమార్, వంశి, అభి పాల్గొన్నారు.

మంగళగిరి: పట్టణంలోని మూడో వార్డుకు చెందిన చిరు వ్యాపారి జె.అనురాధకు సోమవారం నారా లోకేష్ సహకారంతో చెక్క బల్ల బండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, వై అప్పారావు, షేక్ హుస్సేన్, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన ఎంపిక, భూసార పరీక్షలపై శిక్షణ

భూసార పరీక్షల్లో సచివాలయం, వ్యవసాయ సిబ్బంది

ప్రజాశక్తి-తెనాలి

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రూరల్ గ్రామం కొలకలూరు -1 రైతు భరోసా కేంద్రంలో రైతు భరోసా కేంద్ర సిబ్బందికి విత్తన ఎంపిక, భూసార పరీక్షలపై శిక్షణ నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో తొలుత విత్తనశుద్ధి, విత్తన ఎంపిక ముఖ్యమైన ప్రక్రియలన్నారు. అలాగే భూసార పరీక్షలు కూడా ముఖ్యమేనన్నారు. విత్తన ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తనశుద్ధిలో మెళుకువలను ఆయన వివరించారు. అనంతరం గ్రామంలోని పొలాల్లో భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, హార్టికల్చర్ సహాయకులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

పింఛను తొలగింపుపై టిడిపి నిరసన

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

నిబంధనల పేరుతో అర్హులైన పింఛన్ దారులను తొలగిస్తూ ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అని ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం దౌర్జన్యాలను ఆపాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం పొన్నూరు పురపాలక సంఘం కార్యలయం ఎదురు చేపట్టిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల మొదలైన పెన్షన్లను నిబంధనల పేరుతో ఇబ్బందులపాలు చేస్తున్నారని ఆరోపించారు. పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలోకి నరేంద్రకుమార్ ఆద్వర్యంలో వచ్చిన బాధితులను పోలీసులు మున్సిపల్ కార్యాలయంలో అనుమతించకపోవడంతో ఉద్రిక్తత తలెత్తింది. స్థానిక మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవటంతో, మున్సిపల్ కార్యాలయ మేనేజర్‌కు బాధితుల తరపున దాదాపు 160కు పైగా వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బాధితులు, పట్టణ మరియు మండల టిడిపి అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్,బి.బాబురావు, జె.సుధీర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి వడ్రాణం హరిబాబు, నియోజకవర్గ మైనార్టీ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నరేంద్రకుమార్

ముస్లిం మైనార్టీ ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి- దుగ్గిరాల

చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ షేక్ ఖలీల్

ముస్లిమ్ పేదలకు అన్ని విధాల సహాయపడటానికి తాము సిద్ధంగా ఉందని జాఫర్ సాదిక్ భాషా ముస్లిం మైనార్టీ ట్రస్ట్ చైర్మన్ షేక్ ఖలీల్ అన్నారు. స్థానిక ముర్తుజా నగర్ షాది ఖానాలో రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని వంద మంది పేద మహిళలకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 ఏళ్ల నుండి పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.50 వేలు ఖరీదు చేసే సామాన్లు అందిస్తున్నామని ఇక ముందు కూడా కొనసాగిస్తామన్నారు. జనవరి ఒకటో తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ లోపు స్థానిక పెద్దల సహాయంతో దరఖాస్తు చేసుకున్నట్లయితే రంజాన్ పండుగ జరిగిన పది రోజులకు సామాన్లు అందజేస్తామన్నారు. మంగళవారం కొల్లిపర మండలంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అబ్దుల్ ఖాజీ వెనిగళ్ళ శ్రీకష్ణ ప్రసాద్ షేక్ నఫీజ్ షేక్ అబ్బాస్ షేక్ బాషా సయ్యద్ కరీముల్లా షేక్ కరీముల్లా కాకా బాబు జానీ షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి సాధు ప్రతాప్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక బోస్-రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం ఆయన పేదలకు వస్త్రదానం చేశారు. వాసవి సేవాదళ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాధు ప్రతాప్ మాట్లాడుతూ 50 ఏళ్లు నిండి,గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మద్ది మల్లికార్జునరావు, బి. ఆంజనేయులు, కె.గోపి, ఎన్‌వి బ్రహ్మం, పి.శంకరనారాయణ, శివనరశింహరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సప్తమ ఆహ్వాన నాటిక పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండలంలోని వరగానిలో నేటి నుంచి మూడు రోజులపాటు జరగనున్న లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ తెలుగు రాష్ట్రాల సప్తమ ఆహ్వాన నాటికల పోటీలు మంగళవారం సాయంత్రం 8 గంటల నుండి ప్రారంభించనున్నట్లు కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు ముద్దన రాఘవయ్య, కార్యదర్శి చెరుకూరి సాంబశివరావులు తెలిపారు. మంగళవారం అరవింద తాడేపల్లి వారి వెండి అంచులు, మద్దుకూరి ఆర్ట్స్ చిలకలూరిపేట వారి మృత్యుపత్రం. కళాంజలి హైదరాబాద్ వారి మనిషి మంచోడే; నాటికలు ప్రదర్శించబడతాయని వారు తెలిపారు.

వరగాని కళాపరిషత్ వారి లోగో

భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

మామిళ్లపల్లిలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పొన్నూరు మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో జరుతున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర నాయకులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిలంకూరి వెంకటేశ్వరరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ భాష, పొన్నూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మొవ్వ వెంకటకృష్ణ, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు,పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బి. రామారావు, చలంశెట్టి సీతారామయ్య, బాజీ సాహెబ్, మహమ్మద్ గౌస్, జానీ, మామిళ్ళపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

శాంసన్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

గాయకుడు శాంసన్‌కు ఎన్‌టిఆర్ సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో సోమవారం ఎన్‌టిఆర్ నటించిన సరదారాముడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. కళాకారుల సత్కరించే కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, గాయకుడు తురిమెళ్ల శాంసన్‌ను పార్టీ నాయకులు పెమ్మసాని పోతురాజు, మాదాల కోటేశ్వరరావు, పి.రవీంద్ర, ఎస్ సాంబశివరావు, జి.ప్రసాద్, వి. శ్రీనివాసరావు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈ. శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ఎం రాఘవరావు, డి భాస్కర్, ఎం.వెంకట్, ఎన్.శ్రీనివాస్, సుబ్బారావు పాల్గొన్నారు.

అన్నదానానికి దాతల సహకారం గొప్పది

ప్రజాశక్తి-తెనాలి

పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లు నిర్విఘ్నంగా కొనసాగేందుకు దాతల సహకారం గొప్పదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో శివాజి చౌక్, గెయిటీ థియేటర్ వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లలో టిడిపి నాయకులు కుదరవల్లి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆనందబాబు ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్. నారాయణప్రసాద్, ఎస్.నాగేశ్వరరావు, ఎస్.హరికృష్ణ, పెదబాబు, టి.హరిప్రసాద్, ఈ.వెంకట పూర్ణచంద్, పి.రాంబాబు, పి.రమ్య, కె.రమాదేవి, జె.సుధా మాధవి, జె.మహేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

టిడిపి ఆధ్వర్యంలో నులకపేట ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా చలివేంద్రాన్ని సోమవారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, టిడిపి మంగళగిరి వ్యవహారాల సమన్వకర్త నందం అబద్దయ్య ప్రారంభించారు. మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు సౌజన్యంతో వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వక్తలు పేర్కొన్నారు. గత ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 15 సంక్షేమ పథకాలు అందించడం అభినందనీయమని, ప్రజలందరూ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డి.దాసు, స్టాలిన్, ఎ.మురళీ, ఎం.గోపాలరావు, బి.రామకృష్ణ, చాంద్‌బాషా, శివప్రసాద్, కె.సాయిచంద్, ఎస్.కిరణ్, ఎ.కుసుమ పాల్గొన్నారు.

గుంటూరులో స్పందనకు 156 వినతులు

ప్రజాశక్తి - గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న జెసి రాజకుమారి తదితరులు

'స్పందన' కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 156 అర్జీలను జెసితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితా స్వీకరించారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, డిపిఒ కేశవరెడ్డి పాల్గొన్నారు.

చనిపోయిన ఉపాధ్యాయుడికి స్పాట్ డ్యూటీ

చనిపోయిన ఉపాధ్యాయుడికి పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం విధులు కేటాయించిన గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని తెనాలి, ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎంహెచ్ స్కూల్ పిఎంసి ఛైర్మన్ ఎం.రాజు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు జి.నాగయ్య మరణించారని, కానీ విద్యాశాఖ అధికారులు ఈనెల 19 నుండి గుంటూరులోని స్టాల్ గరల్స్ హైస్కూల్లో జరుగుతున్న స్పాట్ వ్యాల్యుయేషన్‌లో అతనికి డ్యూటీ వేశారని తెలిపారు. విధులు కేటాయిస్తూ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల కాపీనీ జత చేశారు. సదరు కాపీలో నాగయ్య పేరు పక్కనే 'డైడ్' అని ఉండటం గమనార్హం. విధుల కేటాయింపులో ఇంతటి నిర్లక్ష్యం తగదని, డిఇఒపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

ఇంటిని పంచాయతీవారు అక్రమంగా కూల్చివేయించారు

రోడ్డు విస్తరణ పేరుతో ప్రత్తిపాడులోని మల్లాయిపాలెం సెంటర్‌లో తమ ఇంటిని అధికారులు కూల్చివేయించారని వెదుళ్లపల్లి ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. సదరు భూమిని తన తాతా 2021లో కొనుగోలు చేశారని, కానీ ఇటీవల పంచాయతీ అధికారులు అక్రమ కట్టడం అని పేర్కొంటూ నోటీసులేమీ ఇవ్వకుండా కూల్చి వేయించారని తెలిపారు. మీ ఆస్తి క్రాస్‌గా వెళుతుందని, మీ స్థలం మీకు కొలిచిస్తాం.. అని నమ్మించారని, కానీ తర్వాత అధికారులను అడుతుంటే మాకు సంబంధం లేదంటున్నారని అన్నారు. రజక వృత్తి చేసుకుంటూ జీవిస్తున్న తమకు ఆ ఇల్లే ఆధారమని, తమకు న్యాయం చేయాలని కోరారు.

జిఎంసి స్పందనకు 52 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాలతో అదనపు కమిషనర్ పెద్ది రోజా నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి 19, ఇంజినీరింగ్ విభాగానికి 20, ప్రజారోగ్య విభాగానికి 4, రెవెన్యూ విభాగానికి 8 , ఉపా సెల్ విభాగానికి ఒకటి చొప్పున మొత్తం 52 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఆయా ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు అందచేసి, సకాలంలో పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, ఎస్ఇ భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, సిఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్ఒ డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

డబ్బులు తీసుకొని ఇల్లు కట్టట్లేదు

జగనన్న లేఅవుట్‌లో తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇంటి నిర్మాణానికి డబ్బులు తీసుకొని ఇల్లు కట్టట్లేదని ఏటి అగ్రహారానికి చెందిన కె.చెన్నమ్మ ఫిర్యాదు చేశారు. పేరేచర్ల లే అవుట్‌లో ఇంటి నిర్మాణానికి సచివాలయ అధికారుల ద్వారా వచ్చిన మేస్త్రీ ఇంటి నిర్మాణానికి తన వద్ద నుండి రూ.2.50 లక్షలు డబ్బులు, ప్రభుత్వం నుండి బిల్లు రూ.1.40 లక్షల బిల్లులు, మొత్తం రూ.3.90 లక్షలు తీసుకొని ఇల్లు పూర్తి చేయకుండా వేరొకచోటకు పనికి వెళ్లిపోయాడని బాధితురాలు వాపోయారు. శ్లాబ్ వేసిన తర్వాత కరెంటు పైపులు పెట్టించుకోండి, ఆ తర్వాత ప్లాస్టింగ్ చేస్తానని చెప్పి అప్పటి నుండి పనికి రావట్లేదని చెప్పారు. పలుమార్లు సచివాలయ సిబ్బంది, పోలీసు అధికారుల్ని కలిసినా ఫలితం లేదన్నారు. ఇదే విధంగా మరో రెండు ఇళ్లకు సంబంధించి కూడా కొద్దిమేర డబ్బులు తీసుకొని పనిచేయలని తెలిసిందన్నారు. సదరు మేస్త్రీపై తక్షణమే చర్యలు తీసుకొని, తమ ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని ఆమె కోరారు.

బోయ/వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సామాజికంగా, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన గిరిజనులకు అన్యాయం చేసేలా బోయ/వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం అన్యాయమని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్షులు మేడా శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులు స్పందనలో అర్జీ అందచేశారు. రాష్ట్రంలో గిరిజన విద్యావంతులు నిరుద్యోగ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ రంగంలో కొలువులు ప్రశ్నార్థకమై, ప్రైవేటు రంగంలో పోటీ పడలేక దీనస్థితిలో ఉన్నారని అన్నారు. కనీసం ఆధార్ కార్డు కూడా అందక పథకాలకు దూరంగా ఉన్న ఎన్నో కుటుంబాలు ఉన్నాయని చెప్పారు. 40 లక్షల జనాభా ఉన్న బోయ, వాల్మీకిలను 27.39 లక్షల జనాభా ఉన్న గిరిజనుల్లో చేర్చితో గిరిజనుల మనుగడే ప్రశ్నార్థకం అవుతుందన్నారు. 1950 నుండి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం వరకూ అనేకసార్లు వాల్మీకి, బోయల్ని ఎస్టీలో చేర్చే అభ్యర్థనలు తిరస్కరించబడ్డాయని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయం వల్ల 27.39 లక్షల గిరిజన జనాభాకు మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు.

పల్నాడులో స్పందనకు 186 వినతులు

ప్రజాశక్తి - నరసరావుపేట

అర్జీలు స్వీకరిస్తున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్, జెసి శ్యామ్‌ప్రసాద్

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 186 ఫిర్యాదులనూ కలెక్టర్‌తోపాటు జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్, పులిచింతల ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ వసంతబాబు స్వీకరించారు. 300 మంది అర్జిదార్లకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బి.మురళీ, జి.వీరారెడ్డి, ఆర్.సుబ్బారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రెండేళ్లుగా పెండింగ్‌లో వేతనాలు

గ్రీన్ అంబాసిడర్లకు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ఎఐటియుసి నాయకులు కోరారు. పట్టణ పరిధిలో కార్మికులకు రూ.21 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.10 వేల కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఈ మేరకు వినుకొండ నియోజకవర్గంలోని కార్మికులు అర్జినిచ్చారు. ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు మాట్లాడుతూ అరకొర వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు అవికూడా సరిగా రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టమవుతోందని, వడ్డీలకు అప్పులు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. నాయకులు బి.శ్రీనివాసరావు, వి.వెంకట్, మల్లికార్జున. ఇస్సాకు పాల్గొన్నారు.

ఆదేశాలున్నా ఎస్టీలకు దక్కని భూమలు

మండల కేంద్రమైన యడ్లపాడులో ఉన్న 150 ఎకరాల పోరంబోకు భూమిని సాగు చేసుకునేందుకు కుటుంబానికి రెండెకరాల చొప్పున ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేయాలని కలెక్టర్ గతంలో ఇచ్చిన ఆదేశాలు ఇంకా అమలు కాలేదని గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ పాండు నాయక్ అన్నారు. ఈ మేరకు ఎస్టీలతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఆయా భూములకు పెత్తందార్లు నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించి రూ.10-15 లక్షలకు అమ్ముకుంటున్నారని, వీరికి రాజకీయ అండదండలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించి గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని, వారి జీవితాల్లో మార్పునకు సహకరించాలని కోరారు.

పార్కు స్థానే కాంప్లెక్స్ నిర్మించే కుట్ర

పెదకూరపాడు మండలం లగడపాడులోని రెడ్ల ధర్మసత్రాన్ని కూల్చి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రైవేటు సర్వేయర్‌తో స్థానిక పెత్తందార్లు కొలతలు వేయించారని, వీరికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అండగా ఉంటున్నారని కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు ఫిర్యాదు చేశారు. సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ సత్రాన్ని 2005లో అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు పబ్లిక్ పార్కుగా ప్రకటించారని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్... ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడారు. పార్కులో నిర్మాణాలు చేపట్టకుండా నోటీసులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.నాగేశ్వరరావు, ఐ.వందనం, కె.చిననాగయ్య పాల్గొన్నారు.

పట్టణంలో అధ్వానంగా పారిశుధ్యం

నరసరావుపేట పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ దోచుకోవడం మీద ఉన్న శ్రద్ధ పారిశుధ్యం, పరిశుభ్రతపై లేదని స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై ఆరోపణలు గుప్పించారు. కమీషన్ల కోసం మున్సిపాలిటిని భ్రష్టు పట్టించారన్నారు. నాలుగేళ్లలో ఐదుగురు మున్సిపల్ కమిషనర్లు మారారంటే అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి ఎంతగా ఉందో అర్థమౌతోందన్నారు. పారిశుధ్యం నిర్వహణ సరిగా లేక మార్కెట్ సెంటర్‌తో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లపై చెత్త, మురుగు నీరు పేరుకుపోయి దుర్వాసన వస్తోందనన్నారు. దేశంలో కరోన కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఎస్ఆర్‌కెటి కాలనీలో తాగునీటి సమస్య నెలకొందని కలెక్టర్‌కు చెప్పగా త్వరలోనే పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.కోటిసుబ్బారావు, బడేబాబు, నాగూర్, సిహెచ్.బాలు, జి.వెంకటేశ్వర్లు, సిహెచ్.మస్తాన్, సల్మాన్, నవీన్ పాల్గొన్నారు.